# గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము [illegible] హైదరాబాదు దక్కన్ [illegible] తారణ సం. వైశాఖ బ. [illegible] [౧౦ [illegible]] సోమవారము ● సంచిక 3


## అస్సాం రంగములో మిత్రమండలి విజయములు

### శత్రు కేంద్రము చిన్నాభిన్నమైనది

### గత మూడు నెలలో 15000 జపాను సైనికుల మరణం

యుద్ధశాఖవారి ప్రకటనలనుబట్టి యింతవరకు అరకాన్, యింఫాల్, కొహిమా రంగములలో ౧౫,౦౦౦ మందికి పైగా జపానీయులు నష్టమైనా రని తెలియుచున్నది.

[illegible]

మాలు శత్రుస్థానములపై సాహసముతో సలిపినవి. గరిత పరిమాణమున గున్న సైన్యములు ఎచటికి తెచ్చినను అద్భుతముగా పనిచేయుచున్నవి.

### ఇటలీయుద్ధము

[illegible]

### ౮౦౦౦ విమానాల దాడి

లండన్ మే ౧౦

[illegible]

## మహాత్ముడు జుహూకు చేరినాడు

### ఆరోగ్యము కొంచెము బాగున్నది

బొంబాయి, మే ౧౩

వైద్యుల సలహో ననుసరించి మహాత్ముడు పూనా నుండి బొంబాయినగరమునకు ౧౨ మైళ్ళ దూరములోయున్న జుహూగ్రామమునకు వెళ్ళినారు. అచట గాంధిగారు [illegible] సముద్రపు టొడ్డున నివసించుచున్నారు. [illegible]

మహాత్ముడు నిన్న [illegible] డా॥ సుశీలా నాయర్ గార్ల సహాయముతో సముద్రతీరమున నడచెను. [illegible] ఆయన ఆరోగ్యము బాగుగా [illegible] వైద్యులు ప్రకటించుచున్నారు.

## అధిక ధాన్యోత్పత్తి

### శాసనం

[illegible]

## యూరపులో కూటికి లేని పిల్లలు లక్షల మంది

[illegible]

# రాతం

రాతము అనగా పైకంతీసుకొని క్రమము తప్పకుండా ప్రతిదినం ఏర్పాటు చేసుకొన్న పాలు పెరుగు మొదలగునవి సప్లయి చేయుట. రేషన్, రాతబ్‌బందీ, తిండి కోలత, భుక్తి మితి అనునవి. దీని పర్యాయపదాలు.

హైదరాబాదులో రాతం ౧౮ తేదీనుండి అనగా ఇంక నాలుగుదినాల తర్వాతనే ప్రారంభము కానున్నది ప్రారంభములోనే అపశకునం పలుకగూడదు కావున శుభమస్తు అని అంటున్నాము. తప్పులు చేసేదానికి ప్రభుత్వానికి హక్కున్నది. వెంట వెంటసవరించుకొనుటలోనే ఉన్నదిఘనత.

రాతం విజయవంతము కావలెనంటే దానికి కొన్ని ముఖ్యలక్షణాలుండవలెను ప్రజలు దానిని కోరవలెను. కోరి దానికనుకూలముగా సాయపడవలెను. ఇంగ్లాండులో అమెరికాలో చూడండి యెంతచక్కగా రాతం పనిచేస్తుందో అని కొందరంటారు. అక్కడ నూటికి ౯౯ మంది చదువుకొన్న వారున్నారు. మన రాష్ట్రములో నూటికి ఏడే ఏడుమంది. కావున ఆ దేశాలను సాటిపెట్టుట తప్పు. ఆ దేశాలలోని స్వాతంత్ర్యము, బాధ్యతాయుత ప్రపంచము, ఐశ్వర్యము అభివృద్ధి, ఆరోగ్యము, మున్నగుగుణాలు మన దేశానికే కోశములోకూడా లేనప్పుడు వాటిని చూపించుట వైరిత్యము. మన రాష్ట్రములో ప్రజా ప్రతినిధులు ప్రజానాయకులు, ప్రజాహితసంస్థల నడుపువారు రాతం విషయములోస్పష్టముగా తమ తమ భావాలను తెలిపియుండినట్లు కానరాదు.

రాతము బాగా సాగవలెనంటే దానికి రెండవ ముఖ్యలక్షణ మవసరము. రాతమును సాగించువా రందరున్నూ పక్షపాత రహితులై యుండవలెను. ఇది తిండి సమస్య. దీనిలో పక్షపాతం చూపుట పొట్టకొట్టుటయగును.

రాతానికి మూడవ ముఖ్యలక్షణము ఆరోగ్యకరమగు ధాన్యమును, సరసమగు ధరలకు, ప్రతివానికి తగినంత పాటిగా సకాలములో లభించవలెను. మన రాష్ట్రములోను సగము మందియైనా బియ్యము తినువారున్నారు. వడ్లలో చాలా రకాలుండును వాటిని కలగలిపిన చో తినుటకు యోగ్యముగా నుండదు. సాధారణముగా సర్కారువారు ధాన్య గ్రహణములోనా నారకాలబియ్యమును గ్రహించి కోతాలలో నింపుదురని యందురు. ఇది నిజమగుచో నానారకాల బియ్యము కలసిపోయి అందుకొన్ని తొందరగా ఉడుకుట, కొన్ని పలుకుగానుండుట, కొన్ని ముద్దయగుట సంభవించితే ఆ కలగా పులగమును చక్కగా నూటిగా పెంటమీద విసరి పారవేయవలసి వచ్చును. బిచ్చగాండ్లుకూడా ఆ అన్నాన్ని తినరు. బొంబాయిలో కొన్నినాలు అన్నం పేడుకొని వస్తుంది, ముద్ద అవుతుంది, కొంతముద్ద కొంతబిరుసు, సగంపలుకు అవుతుంది అని నానావిధాల మొరలిడిరి. మొదలే కూటికేడదలైన హిందూస్థానీలు, అందులో చచ్చుబియ్యము తిని డెంగీజ్వరాలు, బెరిబెరి జ్వరాలు తెచ్చుకొనేనాము, బి విటమిన్ లోపించిన దుర్బలు [illegible] కూరగాయల ధరలు మాడిపోవుచున్న ౦దున నమందితిన్న కూరలలో నాల్గవ వంతు కూడా తిననివారు, పాలకరువేర్పడి అఘోరించువారు. నానా గోత్రాల బియ్యాన్ని తిని ఎట్లు ఆరోగ్యం నిలబెట్టుకొంటారు. కావున మంచి బియ్యం సప్లయిచేయుట ప్రభుత్వ విధియై యున్నది. ౧౦౦౦ రూపాయల నెలజీతగాడు తినే బియ్యాన్ని ౧౦౦ రూపాయల నెలజీతగానికిన్ని అదే సౌలభ్యముతో దొరకునట్లుచేయవలెను. కూరలు ప్రతిమనిషి దినానికి అర్ధసేరు తినవలెనని ఇండియా ప్రభుత్వము పైకమిచ్చి ప్రచారము చేయుచున్నది. అర్ధసేరు మాట అబద్ధము- అర్ధఛటాకుకూడా ప్రతిమనిషికి ఈనాడు ఈ దేశములో లభించుటలేదు.

రాతం జయముకావలెనంటే నాల్గవ ముఖ్యలక్షణం అవసరమైయున్నది. ప్రభుత్వము అందరికిన్ని లోపము లేకుండా ధాన్యము సప్లయిచేసే బాధ్యతవహించుతుంది. ఆ బాధ్యత నెట్లు నిర్వహించునో చూడవలెను. బొంబాయిలో కొన్ని చారాలు ఈరాసులో సికందరిగాడిదలకు పెట్టే బార్లీగింజలను ప్రజలకు తప్పునిసరిగా, అమ్మించిరని గోలపెట్టియుండిరి. అట్టిది సంభవింపకుండా చూడవలెను

ప్రభుత్వమువారు ఒక ప్రచారక శాఖ (Information department) ఏర్పాటుచేయవలెను. అచ్చట ప్రజల మొరలను వెంటనే వినవలెను. వెంటనే జవాబివ్వవలెను. చదువు రానివారున్నా నేరుగాపోయి తమ సందేహాలు తీర్చుకొను నట్లుండవలెను. ఇప్పుడు ధాన్యాలనుగూర్చి లోపము లేకుండా కొల్లలుగా అనుదినం శాసనాలు వస్తున్నవి. ప్రజకేవి సరిగా తెలియరాలేదు అందందువారు విచారింతురు కాని ఇతరులు మాత్రము ధాన్యశాసనాలను ఏమైనా కంఠపాఠము చేసినారా? వారి కొరకై ధాన్యగ్రహణశాఖలో ఏమైనా విచారణశాఖ నేర్పాటు చేసిరామరి? అది చాలా అవసరము-

ప్రతి గృహస్థుకున్నూ తిండికోలత ఏర్పాటయిన తర్వాత వారి చుట్టాలు వస్తే హోటలుబాట సంతోషముగా చూపిస్తారు కాని ప్రభుత్వమువారు అనుగ్రహించి బిచ్చగాండ్లను కోలతతిండిగృహస్థులను బాధించకుండా కట్టుదిట్టములు చేయవలెను. ఇప్పుడేబిచ్చగాండ్లు హైద్రాబాదునగరములో మితిమీరిపోయినారు. భిక్షానిరోధక శాసనమున్నదో రద్దయిపోయినదో యెవరున్నూ యేమిన్నీ చెప్పరు- అది యుండనీ యూడనీ, భిక్షుకులనుండి గృహస్థుల రక్షించుట అవసరము

ప్రభుత్వమువారు రాతంసంబంధమగు విషయాలను శాంతముతో విని నిమర్శించి ఎవ్వారికిన్ని బాధకలుగకుండునట్లుగా పనిని సాగింతురని, నమ్ముచున్నాము.

---

ప్రేమ సంగీతు ఫిలింలో ఆరవపాట పాడగూడదు

---

హైద్రాబాదు నగరమందు ఫిలిం ప్రేమసంగీతులోని ఆరవపాట పాడకూడదని నిషేధించబడినది.

---

## బోధకులు కావలెను

హైదరాబాద్ బాలికా పాఠశాల, నల్గొండ (నైజాం)కు సమర్థులగు ఉపాధ్యాయురాండ్రు కావలయును. వేతనము యోగ్యతననుసరించి యియ్యబడును దరఖాస్తులు యోగ్యతా పత్రములతో సహా వైశాఖమాసాంతమువరకు కార్యదర్శికి పంపవలయును ఉచితమని భావించిన వారితో మాట్లాడుటకు సమయము నిర్ణయించి పిలిపింతురు మెట్రిక్ లేక తత్సమానమైన విద్యనభ్యసించినవారును, మాధ్యమిక (భద్రపాఠము) ప్రాథమిక (ప్రైమరీ) పరీక్షలయందు ఉత్తీర్ణులైన వారుమాత్రమే దరఖాస్తులు పంపుకొనవలయును.

హైయోగ్యతతో పాటుహిందీ సంస్కృతము తెలిసినవారికెక్కువ ప్రాధాన్యముండును.

భార్యభర్తలిరువురును పాఠశాలలో బోధకులుగా నుండ దలచినచో మేలుగలదు.

హైకాళము ౧౦ — వారెటు నారాయణ
నల్లగొండ — కార్యదర్శి

---

"వైద్యభూషణ దావతు జనార్దనస్వామిగారి ఆకాలమృత్యువునకు నిజాంబాదు పద్మశాలి కాంతిమా [illegible] వారు చాల వ్యాకులమునొంది పద్మశాలి జాతియోద్ధరణమునకై బద్ధకంకణులైన నటువంటి మహాపురుషుడు మానుండి వీడిపోయినాడు అను అపరిమిత విచారమును వెల్లడించుచు పరమేశ్వరుడు వారియాత్మకు శాంతినొసగి వారియొక్క లోద్దేశములను పూర్తి చేయుచు వారికుటుంబమునకు దుఃఖోపశమనము ప్రసాదించు గాక యని ప్రార్థించుచున్నారు."

... ...

## బాలికల ఉన్నత పాఠశాల

---

నారాయణగూడెము. హైద్రాబాదు

---

౧౫ జూన్ ౧౯౪౩ నుండి స్త్రీలకొరకు, హైయర్ ఎలిమెంటరీ గ్రేడు (అలాస్పెషరీ) పరీక్షకు సిద్ధపరచుటకై ట్రైనింగు తరగతులను ఈపాఠశాలలో స్థాపించు ఏర్పాటులు చేసియున్నారని యు, ఈతరగతులలో తెలుగు ప్రధానభాషగా బోధించబడునని యు ప్రకటించుటకు సంతోషమగుచున్నది. బోధనావిషయములు నిజాం ప్రభుత్వ విద్యాశాఖవారు నిర్ణయించిన పాఠ్యప్రణాళిక ననుసరించియుండును. కాలపరిమితి రెండుసంవత్సరములు. ఆరవఫారము లే, పదవ తరగతివరకైనను చదివియున్నవారు మాత్రమే చేర్చుకొనబడుదురు, ట్రైనింగు తరగతులలో ప్రవేశించుటకు యోగ్యురాండ్రగు వారిని ప్రోత్సహించు ఉద్దేశముతో ప్రతిసంవత్సరములోను పదిమందివరకు నెలకు పదిహేను రూపాయలచొప్పున విద్యార్థివేతనములు ఇయ్యదలచియున్నాము. ఉపాధ్యాయినీవృత్తికి అర్హత సంపాదించవలెనని యు, మర్యాదగల జీవనాధారము లభించు అవకాశమును పొందవలెనని కోరువారికిది సుచిరమని చెప్పనక్కరలేదు. ముఖ్యముగా తెలంగాణములోనే, మనదేశములోని విద్యావ్యాప్తికి ముఖ్యముగ స్త్రీవిద్యాభివృద్ధికి అనుకూలమగుపరిస్థితులు ఏర్పడు సూచనలు కనబడుచున్నవి. ట్రైనింగుసర్టిఫికేట్లలో జయముపొందువారలకు మంచిజీతముకలుగగలదు. ఉపాఠశాలలతోను, దీనికి అనుబంధములగు బాలికాపాఠశాలలోను, స్త్రీఉపాధ్యాయులు ఉద్యోగములు ట్రైనింగుపరీక్షలో ఉత్తీర్ణులగువారికి చాలవరకు లభించగలవు

కనుక ట్రైనింగు తరగతులలో ప్రవేశించగోరినవారు "బాలికల ఉన్నతపాఠశాల, నారాయణగూడెము హైద్రాబాదు" యొక్క ప్రధానోపాధ్యాయులకు వ్రాసికాని, ఉజానునాను లేక ఆ తరువాయు పనిబాగు ఏదినమునైనను, వీరిని రాజాబహాదురు వెంకటరామారెడ్డి ఒ. బి. ఇ. గారి బంగళాకు ప్రక్కనేయున్న యింటియందు కలుసుకొని గాని వివరములు తెలుసుకొనవచ్చును. తరగతులలో చేర్చుకొనబడు విద్యార్థినుల సంఖ్య పరిమితమైనదిగా నుండవలసివచ్చును కనుక ప్రవేశించగోరువారు త్వరలోనే తమ దరఖాస్తులను పంపుకొనుట మంచిదని సూచించుచున్నాము!

రామలింగారెడ్డి

---

అఖిలభారత

## మున్నూరుకాపు మహాసభ

---

(స్వ. వి.)

అఖిలభారత మున్నూరుకాపు నాయకులున్నూ బొంబాయివాసులు, కాంగ్రెసు కార్యకర్తలున్నూ ప్రస్తుతము రాజకీయఖైదీగా జైలులో నున్నారు [illegible] శ్రీయుత [illegible] గారు హైద్రాబాదు మున్నూరుకాపు వాస్తవ్యులకు ఉత్తరము వ్రాసినారు, దానిలో ఈసంవత్సరము మున్నూరుకాపు మహాసభ చేసినట్లయితే వారు హైద్రాబాదునకు వచ్చుటకు సిద్ధముగా నున్నామని వ్రాసిరి. మహాసభ ప్రయత్నములు జరుగుచున్నట్లు తెలియుచున్నది.

---

[illegible] సమితి [illegible] సభాధ్యక్షత [illegible] శ్రీనివాసాచార్యులవారి ఆరోగ్యభవనమునందు జరిగెను.

అందు చదువబడు ముఖ్యతీర్మానములు

రాబోవు గణితపరిషత్తు మహాసభను ౬ వ తేదివరకు ప్రకాశమును తెల్పుటకు [illegible] దు త్వరలో జరుపుటకుగాను తగు ఏర్పాటులు చేయుటకు కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడెను.

పరిషత్తుయొక్క అంగీకారమునకై దరఖాస్తులు పంపిన [illegible] విద్యాలయములను పరిషత్తుకు అనుబద్ధ సంస్థలుగ అంగీకరింపబడెను

ఈ క్రిందివారు పరిషత్తు సభ్యులుగాచేరినవారిని పరిషత్తు సభ్యులుగ అంగీకరింపబడెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ఆయుర్వేద విజ్ఞానాభివృద్ధికై "వైద్యప్రవీణ" అను పరీక్షకొరకు దానిని ఏర్పరుప దలచినందులకు సంతోషమును తెలియజేయుచు ప్రైవేటుకు సంబంధించిన పాఠ్యక్రమము ఆంధ్రభాషయందే యుండునట్లు నిర్ణయించుటకు కోరుచున్నారు.

---

## ఆదిహిందువు విద్యా మహాసభ

(స్వ. వి.)

౨౮ తేదీనాడు చాదర్‌ఘాటు ఆదిహిందు సాంఘిక సేవాసమితి భవనమునందు రావు [illegible] సుందరుగారి అధ్యక్షతముతో మహాసభ జరుగును. జిల్లాలలో నుండువారు అధికసంఖ్యాకులుగా పాల్గొనవలెనని ఆశించుచున్నారు. ప్రయత్నములు చాల చురుకుగా జరుగుచున్నవి.

---

## ముదిరాజు వసతిగృహము

(స్వ. వి.)

౧ ఆజూర్దాను ౧౩౫౩ నాడు ముదిరాజు వసతిగృహము ప్రారంభోత్సవము జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. కొందరు నాయకులు జిల్లాలలో పర్యటనము చేయుచున్నారు.

---

స్వ. వి. — ముస్తాబాద ౪-౫ ౫౩

ముస్తాబాద గ్రామము సిరిసిల్ల తాలూకాలోని చేరినది. ఈగ్రామపు చెరువులోనీరున్నందున, ఆకాలవృష్టిచే మరీ నీరెక్కువైనందున చెరువు గర్భములో పండువందల పుట్లధాన్యపుభూములు మునిగినందున కాస్తుకారులు పండలేదు. గండిరావుపేట మాల్గుజారి స్థానముగారు లంచగొండి తనముచ్చల్ల బర్తరఫు అయినారు. మండలము పైగానేరము విచారింపబడిననిఫలిత ము తెలియలేదు.

---

### జిల్లెల్ల

(స్వ.వి.) లక్ష్మీపురము- ౩౦ తే ౧౩౫౩ ఫ

ఈగ్రామము సిరిసిల్ల తాలూకాలోని బాటలు చాలా చెడినవి ఈగ్రామములో నుంచి పోవుట దుస్తరము. వర్షకాలములోనైతే అరకదేలపరించియుండును,

గ్రామము ఇరుకుగా వున్నది. గ్రామము పెంచుటకు కొంతభూమి నిర్ణయించి హుజూరాబాదు చేసి కొంత సమయమునిండి సర్కారు ఉజానాలో బాకీ చేసిరి, ఇంతవరకు విములియనది తెలియుటలేదు బీదలు చాల కష్టపడుచున్నారు

ఈ గ్రామము సిరిసిల్లనుండి సిద్ధిపేటకు పోవు త్రోవలోనున్నది ఈరోడ్డు వేసినట్లయితే వ్యాపారకార్యములు చాలాబహించగలవు. ఆకాలవృష్టి వల్లచెరువులోనికి నీళ్లు వచ్చినది వ్యవసాయమునకు ఆధారములు మాగాణి సేద్యము చేయుచున్నారు దీనిని చింతపూళ్లు కాపురముందురు.

---

## నల్లగొండ జిల్లా మహిళా సభ

చైత్ర శుద్ధ సోమవారము భువనగిరిలో నల్లగొండ జిల్లామహిళాసభ శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారి అధ్యక్షతన జరుపుటకు మహిళాసభ ఆహ్వాన సంఘము తీర్మానించినది. గావున ఆంధ్ర మహాసభ ఆహ్వాన సంఘమువారు జిల్లామహిళా సభను జయప్రదము గావించుటకు మహిళామణులకు ప్రత్యేకరియోర్పాటు గావించుచున్నారు. జిల్లాలోని మహిళామణులు అధిక సంఖ్యలో మహిళాసభయందు పాల్గొని దానిని విజయవంతము చేయగోరని మనవి చేయుచున్నాము.

ఇట్లు

(వ్వ్యవహారము ఆహ్వానసంఘము)

జిల్లా మహిళాసభ ఆహ్వాన సంఘ అధ్యక్షులు [illegible] — కార్యదర్శులు [illegible] [illegible] రంగా [illegible]

---

## నిరోధము

హైద్రాబాదు స్వ్యాదేశంలో [illegible] వద్దను నవ్వురానటుల [illegible] అన్నుటయును, రెండు జర్మను బోటులపై దెబ్బతీసి ముంచివేసిరి

మన హైద్రాబాదు స్క్వాడ్రన్‌తో సహన రులుగానున్న మధ్యధరా సముద్రతీర విమానదళమును ఇటలీయందలి శత్రురవాణాకు చాలాతీవ్రనష్టములు కలిగించుచున్నవి బ్రిటిషు యుద్ధములో హైద్రాబాదు స్క్వాడ్రన్ వారు ౧౦౦ శత్రువిమానములను కూలగొట్టెను యుద్ధప్రారంభములో ప్రాన్సు పతన పరచియుండెను తరువాత బ్రిటనునందు ప్రత్యేకమైన స్క్వాడ్రన్‌గా ఏర్పాటుచేయబడిన తరువాత ఆయుదకరము స్క్వాడ్రన్‌కు రాత్రియందు రాజుమును కూడా [illegible] పంపబడినవున్నవి పగలు పోరాటము మాత్రమే సల్పునట్లు ఏర్పాటు చేయబడి పంపబడినది ప్రస్తుతముస్క్వాడ్రన్‌తోటి రక్షణకార్యములయోనిమగ్నమైనది

... —

ఆబకారీపన్నుల కంట్రోలు అక్రమ క్రింద జారీచేయబడిన ఇజారానామాలో ఆబ్కారీ ఈదినకలకుడు తన గోదామునకు మార్పినచర్ముములో ఇజారాపత్ నామాలో దానికి సంబంధించిన అధికారిచేత మార్పు చేయించుకొనవలెను కాని కొంతమంది వర్తకులు మాటి మాటికి గోదాములు మార్చవలసి వచ్చునయ్యు, అట్టి సందర్భములో మాటి మాటికి ఇజారాపత్ నామాలో మార్పులు చేయించుకొనుట కష్టమానియు తెలియచేసిరి. అందువలన నిర్ణయమైన దేమనగా గోదాములు మార్చుటకు ౨౪ గంటలు పూర్వము అవసరమానము దానికి సంబంధించిన ఉద్యోగికి రాసియిచ్చి తెలియజేసి రశీదుపొందవలెను. దానికి సంబంధించిన ఉద్యోగి ఈ ఇత్తిలా యొక్క ఒక ప్రతి ఆఫీసులో ఉంచుకొని రెండవ ప్రతిని తాను సంతకము చేసి ఇజారాపత్ నామా పొందిన వర్తకునకు రిజిష్టరీద్వారా పంపును. గోదాము మార్పినట్లు ఇచ్చిన ఇత్తిలాతో పాటు రిజిష్టరీ కొరకు టిక్కెట్లు పంపుటకూడ అవసరము

---

హైద్రాబాదు ప్రభుత్వమువారు ఇట్లుశాసించినారు, నగరములో గొర్రెలు జిల్లాలలోనుండి [illegible] వచ్చుచు [illegible] లేదంచవలెనని ఆజ్ఞయిచ్చుటవలన తప్పించుకొనుటకు రాజుపేట విరుద్ధముగా సమాచారము [illegible]

మరొక ఆజ్ఞ యిచ్చినది:

"యువ్వరున్నూ ఒకజిల్లానుండి మరొక జిల్లాకు గొర్రెలు [illegible] పెద్దలు [illegible] సజ్జలు బియ్యం, వడ్లు, గోధుమలు జొన్న గూడదు అజ్ఞను మీరితే శిక్షింపబడును!"

... ...

హైద్రాబాదు ప్రభుత్వ మిట్లు తెలుపుచున్నది రాష్ట్రములో కరువు పరిస్థితులు విచారించుట కేర్పడిన కమిటీపని ప్రారంభించినది. ఈ సందర్భములో సాక్ష్యము చెప్పదలచినవారు యువ్వరున్నూ వ్రాతమూలముగా పంపదలచిన వారుపంపవచ్చును. కమిటీ కార్యదర్శి, వ్యాపార పరిశ్రమలశాఖ అధిక్రాయ పతేకు.

... ...

ధాన్యం దాచియుంచే వారిని చాలాశిక్షించుటకు ఈక్రిందివారి కధికారాలలో హైద్రాబాదు ప్రభుత్వ మిచ్చినది రసదునాజిం, కొత్వాలు, పట్టణకంట్రోలర్, జిల్లా తాలూకాదారు

... ...

### విజ్ఞానవికాసిని వార్షికోత్సవం

(స్వవి.)

విజ్ఞానవేత్తలు దేశభక్తులు వచ్చారు. అమూల్యమైన ఉపన్యాసములు నిచ్చారు.

౨౨ ౫౩ తేదీయందు విజ్ఞానవికాసిని వార్షికోత్సవం అత్యుత్సవంగా జరిగింది. అధ్యక్షులు:- శ్రీబూర్గుల రామకృష్ణారావు గారు. ఉపన్యాసకులు ఆంధ్రగ్రంథాలయ అధ్యక్షులు శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు. కార్యదర్శి పాములపర్తి నాగభూషణం రావుగారు. కొమ్మవరపు సత్యనారాయణరావు గారు, కాశీనాథుని నారాయణరావు గారు, మల్లెల శ్రీరామమూర్తి గారు శ్రీయుత మార్కండేయ రామచంద్రశాస్త్రి గారు, శ్రీలోకనంది శంకరనారాయణ రావుగారు. వగైరాలు, చాలా ముఖ్య ఉపన్యాసములు గ్రంథాలయోద్యమము విషయమునందు. వయోజనవిద్యాభివృద్ధి, ఆంధ్రభాషాభివృద్ధి మొదలగు విషయములైనను. ముఖ్యముగా ఆంధ్రులప్రతిష్ఠ, [illegible] ప్రస్తుతము ఔన్నత్యము పొందలేని విషయముల గురించి ఉపన్యసించిరి. సభకు పట్టణములోనుండి చాలా మందిప్రజలు వచ్చిరి. వర్ణచిత్రాలప్రదర్శనలు ఆలంకరించబడినవి, హరిజనసేవకులు వాలంటీరులు, ఆంధ్రమహాసభ ప్రముఖులు గ్రంథాలయసేవకులు సభలో పాల్గొన్నారు గౌరవముతో నిత్యము నాడు సభను [illegible] ముగిసినది.

## ముల్కీ-మాల్కీ ప్ల

ము. ఘు. వ. నిజాంగారు ఉర్దూ-143. సాలియానాం గాజెటులో ఇట్లువ్రాసినారు.

అల్పకాలము లోనిపరిస్థితులను బట్టి అప్పటి ముల్కీ-ల పిల్లలకు ఇంగ్లీషు శిక్షణాన వంచినలవసరంలేకుండెను. ఇప్పుడు వీరుకొత్తవేమంచు చూడకుండానే చిన్నపిల్లలకు మతవిద్యతో బాటు ఇంగ్లీషు భాషాబోధను కూడా తప్పకుండా చేయవలెను. అదినాకిష్టమని సాగజేరదు. కేవలిటెలాగాను సారంగా అనువర్తింపు గానవలెను. ఇస్లాము అష్టప్రకారం కూడా ఈభాషపై అంతటేదు. ఎంచుకొంటేఇది మతగ్రంధ వంకుల భాష(అపీలేకి తాలుకభాష)పైగా దీనివల్లసర్వవిధాలా లాభము న్నది.

(ఈ క్రింది వార్తలను శ్రీవారుఫార్సీలో వ్రాసినారు) కథా.... ఈమధ్య వర్గమువారి కొందరిపిల్లలు గ్రాజుయేట్లు అయినారని వినినాకు ఆనందమైనది షేల్! షేల్! ఎంకటి మంచిపని ఇది! నిజంగా పాశ్చాత్యుల భాషను తెలిసికొనుట మాకుకూ అవసరమై యున్నది. ఈకాలములో గొప్ప పరివర్తనమూ జరుగుచున్నది.



## ప్రకటన

1343 ఫ. ఆర్దిబెహిస్తు 5వ తేదీ నంబరు 41 గల ఆహారశాఖ ప్రకటనను అనుసరించి ఎవరిదగ్గరనైనను పదిమణుగులు కాని అంతకంటె ఎక్కువకాని ఆహారదినుసులు ఉన్నచో, గ్రామములలో పటేలు పట్వారీలకును; జిల్లాలలోను, తాలూకాలలోను తహసీల్దారులకును. హైదరాబాదు నగరములో కొత్వాలు సాహెబ్‌గారు లేక వారిచే నియమింపబడిన ఉద్యోగికిగాని తెలియజేయవలెను కాని ఇప్పుడు హైదరాబాదు నగరమునకు సంబంధించి నంతవరకు ప్రజలకు తెలియజేయునదేమనగా ఆహారదినుసులు 10 మణుగులు లేక అంతకంటె ఎక్కువగా తమదగ్గర నిలువ ఉన్నవారు కొత్వాల్ సాహెబుగారు లేక వారిచే నియమితులైన ఉద్యోగికి బదులు తమకు దగ్గరనున్న రాతబ్‌బందీ ఆఫీసులో తెలియజేయవలెను. ఇదికాక ఒకసారి ఏదో ఒకఆహారదినుసు 4 మణుగులకంటె ఎక్కువ వచ్చినచో 48 గంటలలో వున వ్రాతమూలకముగా తెలియజేయుట విధాయకము.

ఆహారదినుసులనగా బియ్యము, ధాన్యము, జొన్నలు, బాజ్రా, గోధుమలు, మొక్కజొన్న, సెనగలు, పప్పులు, చిన్న అపరాలు.



ము. ఘు. వ. నిజాం స్టేట్ రైల్వే.

## నోటీసు

1-4-44నుండి ము. ఘు. వ. నిజాం స్టేటురైల్వే వారి బస్సు సర్వీసులో నిజామాబాదు బోధన్ నిజాంసాగర్ సెక్షన్ బస్సులు బోధన్ స్టేషన్‌కు కూడ వచ్చి పోవుచుండును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Published on every Monday and Thursday. Hyderabad-Dn.

సంవత్సరము చందా ... ౧౧-౩
పాఠక పత్రిక వెల ప్రత్యేకము

Vol. 19 No. 7

Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

13—5—1944


## లేఖలు

### ౧౧వ ఆంధ్రమహాసభ

శ్రీ గోలకొండ పత్రికా అధిపతి గారికి ఆర్యా,

ఆంధ్రమహాసభ ౧౧వ సమావేశము నల్లగొండ జిల్లాలోని భువనగిరియందు ... మహోత్సాహముతో చేయుచున్నట్లు తెలిసినది. మహాసభతో పాటు మహిళా మహాసభ గూడ జరుగునని శ్రీమతి ఆరుట్ల కమలాదేవి గారి ప్రకటనలు చూచినాము. అందులో జిల్లా మహాసభ వలె యథారీతిగా ౧౧వ ఆంధ్రమహిళా మహాసభయని జాపవడుటలేదు. తెలిసినవారు ఈ విషయము పూర్తిగా వివరములతో పత్రికాముఖాన తెల్పగలరు.

ఇట్లు, ఆంధ్రసోదరి

---

### సరిహద్దుగాంధికి స్వస్తత

పిషావర్ మే ౯

మహాత్ముని సరిహద్దు గాంధిగారి ఆరోగ్యము ... డాక్టరు ఖాన్ సాహెబుగారు ... తమ సోదరుని ... ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారి తరఫున ... కృతజ్ఞతలు తెలిపిరి.

ఇతర విషయముల తెలిపిన దేమనగా, నా పూర్వ ... డాక్టరు ... ఖాన్ సాహెబ్ గారు ... ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు ... గాంధిగారి ఆరోగ్యమును గురించి ... ఆరోగ్యవంతునిగా చేయమని భగవంతుని ప్రార్థించిరి.

---

### తిరుగుబాటుకు ... కమ్యూనిస్టులకు శిక్ష

క్రొత్తఢిల్లీ మే ౯

శ్రీ ... నవంబరు మాసములో కమ్యూనిస్టుల ... మహాసభలో కాంగ్రెసు నాయకులను ... విడుదల గావించవలసినదని త్వరలో జాతీయ ప్రభుత్వమును స్థాపించవలెనని తీర్మానము ... నిషేధించిరి. అయినను తీర్మానములు ... కమ్యూనిస్టువర్గ సభ్యులు ... మాజీ కార్యదర్శి ... శర్మ ప్రస్తుత కార్యదర్శి ... గూడ యున్నారు. వీరికి రెండు నెలలు మొదలుకొని ఆరునెలలవరకు శిక్షలు, ... జుర్మానలును ... విధించబడినవి.

---

## తల్లి ఆనందము

నా బిడ్డకు ... లివర్ వ్యాధి ... ఉపయోగించిన ... నయమైనది.

జమిలి వెంకటరమణయ్య అండ్ సన్సు

... కాకినాడ.

ఏజంట్లు: ... బెజవాడ ... విజయనగరం.

---

# రామాయణ విశేషములు

గ్రంథకర్త:- సురవరము ప్రతాపరెడ్డి

కాగితపు ప్రతులే మిగిలినవి. వెల ౧-౮-౦ వీ. పీ. ఖర్చులు వేరు.

గోలకొండ పత్రికాలయములో దొరకును.

---

# ప్రభుత్వ ఆహార శాఖ ప్రకటన

---

ఆహారదినుసులు పండించు రైతులకు తెలియ జేయున దేమనగా:—

జొన్నలు, బియ్యము, ధాన్యము, బాజ్రా, గోధుమలు మొదలైన ఏదినుసులుకూడ ఒక జిల్లానుండి మరొక జిల్లాకు తాలూక్దారుగారి అనుమతి లేకుండా పంపించరాదు.

---

# బనారసు మహిమ విన్నారా?

K. BALRAJIAH, BOMBAY CLOTH MERCHANTS, ... STREET, SECUNDRABAD

మొన్న ‘ఉల్లంగా’ సినిమాకువెళ్లాం నా ప్రక్కనే ఒకావిడె బెనారెసుచీర కట్టుకొని కూర్చున్నదండి. చేసిన పాపం చెపితే పోతుంది మీసినిమా ఏమోకాని నాకండ్లన్నీ ఆచీరమీదనే, ఇంటర్వల్‌లో అడిగా, మీరీ చీరె ఎక్కడ కొన్నారని. శికింద్రాబాదు, జేమ్సుస్ట్రీటులో కె. బాలరాజయ్య దుకాణంలో అన్నది. పోదామా మరి!

# కె. బాలరాజయ్య

నెం 1 6, ... వద్ద

జేమ్సు రోడ్డు, సికిందరాబాదు

---

# ఆరోగ్యబిడి

ఆరోగ్యము ... ఆరోగ్యబిడీనే త్రాగండి

ము. ఘు. వ. నిజాం సర్కారు వారిచే నెం. 111 క్రింద రిజిస్టరు చేయబడినది. ...

... ఏజంట్లు కావలెను.

...

ఏజంట్లు: హైదరాబాదు ... హైదరాబాదు ... బండారి ఆగయ్య. భువనగిరి.

---

# ... హోటల్

ఫోన్ నెం. 3404

---



---

# వివాహాలకు తగినకట్నం

బనారసీ మరియు పట్టుచీరెలు వివాహాలలో మంచి కట్నాలు

మైసూరు, బెంగాలు అద్దకము, మరియు ఫ్యాన్సీ చీరెలు అందమైనవి ఉన్నవి.

క్రొత్తసరుకు వచ్చింది వెలలు చాలా తక్కువ వచ్చి ఏరుకోండి

# కేవలరామ్స్

ది వైట్ షాప్ కింగ్సు వే, శికింద్రాబాదు-ద

---

విశ్వాసమును కలిగించు

అంకెలు. అంకెలు

ఇరువదిమూడవ త్రైవార్షిక వాల్యుయేషన్ నివేదికనుండి వ్యక్తమగున దేమన

మృత్యుసంఖ్య యందలి తగ్గుదల —

వ్యయముల తగ్గింపు

మూడు సంవత్సరములకు నికరలాభము రు. 1,50,88,097

కంపెనీ చెల్లించవలసిన ... 3 ...

... చేసిన తరువాత

పాలసీదారుల రిజర్వులు అందువల్ల రు. 54 లక్షలు అధికము

ప్రకటింపబడిన బోనసులు } పూర్తి జీవితభీమా పాలసీపై ప్రతి వెయ్యికి రు. 12-8-0 సంవత్సరమునకు; ఎండోమెంటు భీమాపాలసీలపై ప్రతివెయ్యి 3 సంవత్సరమునకు

# ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

ఇండియాలో స్థాపన 1874 — హెడ్ ఆఫీసు, బొంబాయి.